WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
94940 54338

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , ఆదివారం - 01 - సెప్టెంబర్ - 2024 ,
సంపుటి 01, సంచిక 356, పేజీలు -4 వెల రూ.5/-




## హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని సవరించిన ఎన్నికల సంఘం

అసోజ్ అమావాస్య పండుగ నేపథ్యంలో తేదీని సవరించిన ఈసీ
తొలుత అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించేలా షెడ్యూల్ విడుదల
బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తులతో అక్టోబర్ 5కు మార్పు

## ఒక్క పాయింట్‌తో ఓటమి.. పారా ఆర్చర్ శీతల్ కల చెదిరె

పారాలింపిక్స్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో సూపర్ గురితో రెండో స్థానంలో నిలిచిన ఆమె..
వ్యక్తిగత విభాగం 8వ రౌండ్‌లో ఓటమి



## 25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..

- విద్యార్థులు లేరంటూ 1,864 స్కూళ్లను మూసేసే కుట్ర..
- నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత
- మౌలిక వసతుల కల్పనకు రూ. 7,289 కోట్ఉల కేటాయించాం..
- పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది..
- విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి..



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు గా 1,864 స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావిస్తుండటం సిగ్గుచేటన్నారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్థం చేసిందని మండిపడ్డారు.

## తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు..



- ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది
- కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మాణం: రేవంత్ రెడ్డి



బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం
నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం
సాగర్ స్కై వాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

## మహిళలపై అఘాయిత్యాల కేసుల్లో సత్వర న్యాయం జరగాలి




ఢిల్లీ : దేశంలోనిమహిళలపై అఘాయిత్యాల కేసుల్లో ఎంత వేగంగా న్యాయం జరుగుతుందో.. అప్పుడే వారి భద్రతపై ఎక్కువ భరోసా ఏర్పడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు.భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సమక్షంలో జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సు ప్రారంభ సెషన్లో ప్రధాని పాల్గొని మాట్లాడారు. న్యాయవర్యవస్థలపై ప్రజలు ఎన్నడూ అపనమ్మకం చూపలేదన్నారు. ఇక ఇదే సదస్సులో దేశంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రస్తావించారు. 'దేశంలో మహిళలకు భద్రత కల్పించేందుకు ఇప్పటికే అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయి. ఇలాంటి కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలి. 2019లో ఫాస్ట్రాక్ కోర్టు చట్టాన్ని తీసుకొచ్చాం. ఈ చట్టం కింద సాక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పాటు చేశాం. జిల్లా పర్యవేక్షక బందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అప్పుడే మహిళలపై నేరాల విషయంలో వేగంగా తీర్పులు వెలువడతాయి' అని ప్రధాని మోడీ అన్నారు.

## తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ, అదనపు బాధ్యతలు




హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ డైరెక్టర్‌గా కే సురేంద్ర మోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. భూసేకరణ, పునరావాస కమిషనర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయేషా మస్రత్ ఖానంను బదిలీ చేసింది. ఆమెను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మైనారిటీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా తఫ్సీర్ ఇక్బాల్, మైనారిటీ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా షేక్ యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ ఆర్థిక సంస్థ ఎండీగా నిర్మలా కాంతి వెస్లీకి అదనపు బాధ్యతలు ఇవ్వగా.. వక్ఫ్ బోర్డ్ సీఈవోగా మహ్మద్ అసదుల్లా నియామకమయ్యారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీగా జీ మల్సూర్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పీ శ్రీజను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద.. 45 గేట్లు ఎత్తివేత



జోగులాంబ గద్వాల : రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

## జగన్ బాటలోనే చంద్రబాబు వైఎస్ షర్మిల విమర్శలు




- వైద్య, విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడంపై షర్మిల ఫైర్
- ఆనాడు మాజీ సీఎం జగన్ ఇదే పనిచేసి పెద్ద తప్పు చేశాడంటూ ట్వీట్
- ఇది పక్కా ప్రతీకార చర్య అంటూ ఆగ్రహం
- ఎన్టీఆర్, వైఎస్ఆర్ ఇద్దరు కూడా ఉమ్మడి ఏపీ అభివృద్ధికి పాటుపడ్డారని వెల్లడి
- వారికి నీచ రాజకీయాలను ఆపాదించడం సమంజసం కాదు

## భారీ వర్షాలు కురుస్తున్నాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఏపీలో భారీ వర్షాలు
- సహాయక చర్యల్లో కూటమి పార్టీల శ్రేణులు పాలుపంచుకోవాలన్న పవన్
- అధికారులకు సహాయంగా ఉండాలని పిలుపు
- కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందడంపై విచారం



అమరావతి: రాష్ట్రంలో భారీ వర్షాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు అందించే ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారని... వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు అధికారులకు సాయంగా ఉండాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రజలకు ఆహారం, రక్షిత తాగునీరు, వైద్య సహాయం అందించడంలో తోడ్పాటునివ్వాలని సూచించారు. ఇక, విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనపైనా పవన్ కల్యాణ్ స్పందించారు. కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారని తెలిసి విచారానికి లోనయ్యానని పేర్కొన్నారు. ఈ ఘటన దురదృష్టకరమని, మృతి చెందినవారి కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని పవన్ వెల్లడించారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎనిమిది మంది చనిపోయారని అధికారులు తెలియజేశారని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## జిల్లాకు రూ.3 కోట్లు ప్రకటించిన సీఎం



- ఏపీలో నేడు కుమ్మేసిన వానలు...
- బంగాళాఖాతంలో వాయుగుండం
- గత రాత్రి నుంచి ఏపీలో విస్తారంగా వర్షాలు
- ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో అత్యధికంగా 21.95 సెంమీ వర్షపాతం నమోదు
- ఉన్నతాధికారులతో మరోసారి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

## హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని సవరించిన ఎన్నికల సంఘం

ఢిల్లీ: అసోజ్ అమావాస్య పండుగ నేపథ్యంలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. తొలుత అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించేలా షెడ్యూల్ విడుదలైంది. అయితే బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తులతో ఈసీ పోలింగ్ తేదీని అక్టోబర్ 5కు మార్చింది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని తొలుత నిర్ణయించినా... ఇప్పుడు ఎన్నికల తేదీని మార్చడంతో జమ్ము కశ్మీర్‌తో పాటు అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు. తమ మూలపురుషుడు గురు జంబేశ్వర్ స్మారకంగా బిష్ణోయ్ కమ్యూనిటీ అసోజ్ అమావాస్య పండుగను నిర్వహిస్తుంది. అక్టోబర్ 2న జరిగే ఈ వేడుకలో హర్యానాతో పాటు పంజాబ్, రాజస్థాన్‌కు చెందిన ఈ కమ్యూనిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈ క్రమంలో బిష్ణోయ్ వర్గానికి చెందిన వారు ఓటు హక్కును కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ప్రకటించింది.

## ఒక్క పాయింట్‌తో ఓటమి.. పారా ఆర్చర్ శీతల్ కల చెదిరె

ఢిల్లీ: భారత పారా ఆర్చర్ శీతల్ దేవీ కల చెదిరింది. పారాలింపిక్స్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో సూపర్ గురితో రెండో స్థానంలో నిలిచిన ఆమె.. వ్యక్తిగత విభాగం 8వ రౌండ్‌లో ఓటమి పాలైంది. శనివారం జరిగిన పోటీలో చిలీ ఆర్చర్ మరియానా జునిగ చేతిలో ఒకే ఒక్క పాయింట్ తేడాతో శీతల్ ఓడింది. నువ్వా నేనా అన్నట్టు సాగిన పోరులో 137-138తో పరాజయం పాలైంది. శీతల్ తొలి సెటన్ 29-28తో గెలుపొందింది. ఇక రెండో రౌండ్‌లో జునిగ 27-26తో పైచేయి సాధించింది. మూడో రౌండ్‌లో ఇద్దరూ పోటాపోటీగా పాయింట్లు సాధించగా 27-27తో స్కోర్ సమం అయింది. ఇక నిర్ణయాత్మక నాలుగో రౌండ్‌లోనూ శీతల్, జునిగలు సమాన పాయింట్లతో ఆశ్చర్యపరిచారు.

క్వార్టర్ ఫైనల్లో సరిత

విజేతను నిర్ణయించే ఐదో రౌండ్‌లో శీతల్ ప్రత్యర్థికి గట్టి పోటీనిచ్చింది. అయితే.. చివరకు ఒకే ఒక పాయింట్‌తో 137-138తో ఊహించని విధంగా పరాజయం పాలైంది. మరోవైపు.. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఆర్చరీలో సరిత(%ఝుతీఱు%) ముందంజ వేసింది. 16వ రౌండ్‌లో ఇటలీకి చెందిన సర్టిని 141-135తో ఓడించి క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది.

## జగన్ బాటలోనే చంద్రబాబు వైఎస్ షర్మిల విమర్శలు

అమరావతి: వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో నడుస్తున్నారు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూటమి ప్రభుత్వం తీరును ఆమె తప్పుబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు, ఆసుపత్రులకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్ఆర్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేశారని షర్మిల గుర్తు చేశారు. వారిని రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే... నీచ రాజకీయాలు ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని స్పష్టం చేశారు. తెలుగు వారి గుండెల్లో వైఎస్ఆర్ స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందని... వైసీపీ మీద ఉన్న కోపాన్ని ఆయన మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైసీపీలో వైఎస్ఆర్ లేదని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అని షర్మిల విమర్శించారు.

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మాణం: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ చుట్టూ స్కై వాక్ వే నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బ్యాక్ వాటర్ వరకు బోటింగ్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, హుస్సేన్ సాగర్ చుట్టూ స్కై వాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ - నాగార్జున సాగర్ మధ్య నాలుగు లైన్ల రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించారు.

## తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు..




హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## యుద్ధ పీడిత ఉక్రెయిన్ ప్రధాని జెలెన్స్‌కీ భుజం తట్టిన మోడీ.. భావోద్వేగం

న్యూఢిల్లీ: పోలాండ్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్‌కు చేరుకున్నారు. దాదాపు పది గంటల రైలు ప్రయాణం తర్వాత కీవ్ నగరంలో కాలు మోపారు. నగరంలోని భారతీయులను మోడీ కలిశారు. 'భారత్ మాతాకీ జై ' అనే నినాదాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా వారు మోడీనికి స్వాగతం పలికారు. వారి యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడున్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. దాదాపు ఏడు గంటల పాటు ప్రధాని నగరంలో పర్యటించనున్నారు. ఈ సమయంలో మోడీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సమావేశంపై ఆ దేశంలో ఉత్కంఠ నెలకొంది. అంతకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధ పీడిత ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకోగా.. ఆయనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ స్వాగతం పలికారు. 1991లో సోవియట్ యూనియన్ నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా, ఉక్రెయిన్ మధ్య మరోసారి యుద్ధ వాతావరణం పెరిగిన తరుణంలో మోడీ పర్యటన కీలకంగా మారనుంది. దీనికి సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. ఇందులో నేతలిద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరు నాయకులు ముందుకు సాగారు. అక్కడ టీవీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. 'మే 2022 లో ఖార్కివ్‌లో జరిగిన బాంబు దాడిలో 5 నెలల చిన్నారి మరణించింది.' అని టీవీ స్క్రీన్ పై రాశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అమరులైన ఉక్రెయిన్ సైనికులకు ప్రధాని మోడీ నివాళులర్పించారు.

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్

**అమరావతి,:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల టైమ్‌లో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి కేసు, పోలింగ్ తర్వాత కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి కేసుల్లో పిన్నెల్లికి ఏపీ ఉన్నత న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పాస్ పోర్ట్ సమర్పించాలని పిన్నెల్లికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణ అధికారి దగ్గరకు వారానికి ఒకసారి వెళ్లి సంతకం చేయాలని షరతు విధించింది.50 వేలతో రెండు పూచీ కత్తులు సమర్పించాలని, దేశం విడిచి వెళ్లొద్దని పిన్నెల్లికి హైకోర్టు ఆదేశించింది. షరతులకు కట్టుబడి ఉంటానని.. బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి కోరగా ఈ మేరకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో నెల్లూరులోని కేంద్ర కారాగారం వద్ద పోలీసులు అప్రమత్తమయ్యారు. జైలు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలు ధ్వంసం చేసిన ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై ఈవీఎం ధ్వంసం చేసిన కేసు, హత్యాయత్నం వంటి కేసులు నమోదయ్యాయి. దీంతో పిన్నెల్లిని పోలీసులు కొన్ని నెలల క్రితం అరెస్ట్ చేశారు. జూన్ 26 నుంచి పిన్నెల్లి నెల్లూరు జైలులోనే ఉన్నారు. ఎన్నికల టైమ్‌లో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి కేసు, పోలింగ్ తర్వాత కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి కేసులో బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన తనకు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. నేడు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# 25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..

మొదటి పేజి తరువాయి



అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు.

25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..

ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం, టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో, సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు.

నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత

గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విషాహారం, భద్రత లేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని కేటీఆర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని కేటీఆర్ విమర్శించారు.

మౌలిక వసతుల కల్పనకు రూ. 7,289 కోట్ఉల కేటాయించాం..

కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా భోదన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా మన ఊరు- మన బడి పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యను అందిచేందుకు దాదాపు రూ. 7,289 కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ ద్వారా కూడా పాఠశాలకు పక్కా బిల్డింగ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాపౌట్స్‌ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు.

పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది..

కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గి పోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటనీ ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కోవటం రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని కేటీఆర్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.

విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి..

అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ ముఖ్యమంత్రికి తెలుసా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ సీఎంకు రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై సోయి ఉందా అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### విద్యారంగ సమస్యలపై ఆందోళనలు చేపడుతాం..


ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలపై దృష్టి సారించకపోతే బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తామంటే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రభుత్వం అందించే విద్య పైనే ఆధారపడిన నిరుపేద లక్షలాది విద్యార్థుల తల్లితండ్రులకు అన్యాయం చేస్తామంటే వారే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ అన్నారు.

# మనిషితనం మాయమైందా



సమాజం సహించలేని కొన్ని ఘటనలు ఆవేదన కలిగిస్తాయి. ఆగ్రహం రప్పిస్తాయి. చట్టాలెన్ని ఉన్నా ఆగకుండా సాగుతున్న అకృత్యాలపై ఏమీ చేయలేమా అన్న ఆక్రోశం రగిలిస్తాయి. కోల్‌కతా వైద్యశిక్షణార్థి 'అభయ' ఘటన నుంచి దేశం ఇంకా తేరుకోక ముందే, మహారాష్ట్రలోని థానే జిల్లా బద్లాపూర్‌లో పసిపిల్లల పాఠశాలలో నాలుగేళ్ళ వయసు చిన్నారులు ఇద్దరిపై పాఠశాల పనివాడి అమానుష కృత్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ ఘటన వివరాలు వింటుంటేనే మనసు వికలమవుతుంది. ప్రజా నిరసనల రీత్యా మహారాష్ట్ర సర్కార్ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది సరే, పిల్లలకు బడిలోనే భద్రత లేకపోతే ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు గురించి చర్చిస్తే ఏమి లాభమన్న బొంబాయి హైకోర్ట్ తాజా వ్యాఖ్యలు నిష్ఠురమైనా నిజమే. ఇప్పుడిక ప్రతి స్కూలులో నెలరోజుల్లోగా సీసీ టీవీ కెమెరాలు పెట్టాలి, వారంలో మూడుసార్లైనా ఆ ఫుటేజ్‌ను పరిశీలించాలి లాంటి సర్కారీ ఆదేశాలు షరా మామూలే. కానీ, కోల్‌కతా నుంచి బద్లాపూర్ దాకా అన్నిచోట్లా రాజ్యవ్యవస్థ చేతిలో ప్రజావిశ్వాసం కుప్పకూలడం సమకాలీన భారత విషాదం. పసిపిల్లలపై అకృత్యం జరిగితే, ఆ తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సహకరించడానికి బదులు సదరు 'ఆదర్శ విద్యాలయం' ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించడం విషాదం. విద్యాబుద్ధుల కోసం బడికి పిల్లల్ని పంపి, వారు అక్కడ భద్రంగా ఉంటారని భావించే కన్నవారికి ఇది భరించలేని కష్టం. పైగా, ఫిర్యాదు దాఖలుకు వారిని 11 గంటల పైగా వేచి ఉండేలా చేయడం దేనికి సంకేతం? ఇలాంటి ఘటనల్లో పాఠశాల వారినీ బాధ్యుల్ని చేస్తూ, 'పోక్సో' చట్టం కింద కేసు కట్టాలి. ఆ కనీస బాధ్యతను సైతం పోలీసులు విస్మరించడం క్షమించరాని దుర్మార్గం. చివరకు బొంబాయి హైకోర్ట్ ఆ లోపాన్ని ఎత్తిచూపాల్సి వచ్చింది. 'అభయ' ఘటనలోనూ అచ్చంగా ఇలాంటివే జరిగాయి. ఇలాంటి ఆటవిక చర్యలు ఎక్కడ జరిగినా జెండాలకు అతీతంగా రాజకీయ పక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాల్సి ఉండగా, స్వీయ రాజకీయలబ్ధికై ప్రయత్నించడం సిగ్గుచేటు. కోల్‌కతా ఘటనపై రచ్చ చేసే పార్టీ బద్లాపూర్‌పై నోరు మెదపదు. త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలోని బద్లాపూర్‌పై హంగామా చేసేవారు కోల్‌కతా ఘటనపై కంటితుడుపుకే పరిమితమవుతారు. రాజ్యాంగబద్ధ హోదాలోని బెంగాల్ గవర్నర్ టీవీ డిబేట్లలో కూర్చొని రాష్ట్ర సర్కార్‌ను దూషిస్తూ ఇంటర్వ్యూలిస్తుంటే ఏమనుకోవాలి? సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటనలపైనా నిజాయతీ వదిలేసి నీచ రాజకీయాలు చేస్తే దేశం ఏటు పోతుంది ఉవ్వెత్తున ఎగసిపడ్డ భారీ నిరసనల నేపథ్యంలో కోల్‌కతా అంశంపై సుప్రీమ్ కోర్ట్, బద్లాపూర్ ఘటనపై బొంబాయి హైకోర్ట్ తమకు తాము స్వచ్ఛందంగా విచారణ చేపట్టడమే ఒకింత ఊరట. న్యాయవ్యవస్థ పట్ల సామాన్యుల్లో మినుకు మినుకుమంటున్న ఆశాదీపానికి కోర్టు చొరవ ఒక చిన్న కాపుదల. ఇవాళ దేశంలో రోజూ 90 అత్యాచారాలు జరుగుతున్నాయి. ఆనక హత్య చేసి, అడ్డు తొల గించడాలూ పెరిగిపోతున్నాయి. నోరు విప్పి చెప్పుకోలేని వారి పట్ల నీచప్రవర్తనలూ పెచ్చరిల్లుతున్నాయి. మన మధ్యే మామూలు వ్యక్తుల్లా తిరుగుతున్న మానవ మృగాలను నిరోధించడం కఠిన సమస్యే. అయితే, మనసుంటే మార్గాలుంటాయి. మహిళలు, పిల్లల కోసం 'మినీ – పోలీస్ స్టేషన్ల'ను ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం లాంటివి సిఫార్సు చేస్తున్నాయి. సుప్రీమ్ కోర్ట్ గురువారం బెంగాల్ సర్కార్‌కు ముక్కచీవాట్లు పెట్టిన నేపథ్యంలో సీఎం మమత సైతం తీవ్రతను అంగీకరించారు. అత్యాచార నేరాలపై అత్యంత కఠిన చట్టాలు చేయాలనీ, ఇలాంటి కేసుల్ని 15 రోజుల్లో పరిష్కరించేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెట్టాలనీ ప్రధానిని కోరారు. అంతకన్నా ముందు సమాజంగా మనం ఆత్మశోధన చేసుకోవాలి. 2012 నాటి 'నిర్భయ' ఘటన తర్వాత కఠినచట్టాలు చేసినా పరిస్థితులు మారలేదంటే లోపం ఎక్కడున్నట్టు? వావివరుసలు లేవు, వయసులో చిన్నాపెద్దా విచక్షణ లేదు, చట్టం పట్ల భయభక్తులు అసలే లేవు. ఇలా ఉచ్చం నీచం మరిచి, చివరకు చిన్నారులపైనా మనుషులు మృగాలుగా మారడానికి దారి తీస్తున్న సాంఘిక, మానసిక పరిస్థితుల్ని లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. మన వెనకాలే ఊడలు దిగుతున్న ఈ వికృత ధోరణిని పెంచి పోషిస్తున్న మన వినోద, వినిమయ సంస్కృతులు, వైయక్తిక ప్రవర్తనల్ని సమీక్షించుకోవాల్సి ఉంది. ఈ భూతాన్ని ఆపేదెలా అని సత్వరమే ఆలోచించాల్సి ఉంది. ఇప్పటికీ ఆడవాళ్ళను ఆటవస్తువులుగా చూసే సామాజిక వైఖరి, మగవాళ్ళు ఏం చేసినా చెల్లుతుందనే ఆధిపత్య భావజాలం లాంటి అనేక అంశాల్లో మనం మారాల్సి ఉంది. కోర్టుల చొరవ, ఆదేశాలతో రానున్న రోజుల్లో కోల్‌కతా కేసు, బద్లాపూర్ కేసులు త్వరితగతినే తేలితే తేలవచ్చు. నిందితులకు కఠిన శిక్షలూ ఖాయం కావచ్చు. కానీ, దేశవ్యాప్తంగా సంచలనమైన ఈ ఒకటి రెండు కేసుల్లోనే కాదు... వెలుగులోకి రాని వందల ఘటనలకు మూలకారణమైన మౌలిక అంశాలపై మనం ఎప్పటికి కళ్ళు తెరుస్తాం? సాక్షాత్తూ శిష్యులపై రేప్‌తో 20 ఏళ్ళ జైలుశిక్ష అనుభవిస్తున్న డేరా బాబాకు హర్యానాలో ఎన్నికల వేళ పదేపదే పెరోల్ ఇస్తూ పోతుంటాం. గత నాలుగేళ్ళలో 234 రోజులు ఆయన జైలు బయటే ఉన్నారు. మైనర్ బాలిక రేప్ కేసులో జీవిత ఖైదులో ఉన్న మరో బాబా ఆశారామ్ బాపూను ఆయుర్వేద చికిత్సకై తాజాగా బయటకు వదులుతాం. అన్ని వ్యవస్థలనూ నీరుగార్చి, అధికారం సహా అనేక బలహీనతలతో పాలకులు చేసే ఈ పాపాలన్నీ శాపాలు కాక మరేమవుతాయి? జనం మూడోకన్ను తెరవాల్సిన సమయం వచ్చింది.

# జిల్లాకు రూ.3 కోట్లు ప్రకటించిన సీఎం




అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ అర్ధరాత్రి విశాఖపట్నం-గోపాలపూర్ మధ్య కళింగపట్నం వద్ద తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. మరోవైపు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండడంతో, గత రాత్రి నుంచి ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో అత్యధికంగా 21.95 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లా తెనాలిలో 17.8, మంగళగిరిలో 15.4, ఏలూరు జిల్లా నూజివీడులో 15, బాపట్ల జిల్లాలో 11, పల్నాడు జిల్లాలో 10, కృష్ణా జిల్లాలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా, రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో సీఎం చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయ చర్యలపై సమీక్షిస్తున్నారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో చంద్రబాబు మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయ చర్యల కోసం జిల్లాకు రూ.3 కోట్ల చొప్పున తక్షణ సాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 8 మంది చనిపోయినట్టు అధికారులు వివరించారు. బాధిత కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని చంద్రబాబు నిర్దేశించారు. వాయుగుండం ఈ రాత్రికి తీరం దాటనున్న నేపథ్యంలో, ఉత్తరాంధ్ర ప్రజలను అప్రమత్తం చేయాలని, ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాయుగుండం తీరం దాటేటప్పుడు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. వాయుగుండం తీరం దాటే వేళ గాలులపై స్పష్టమైన అంచనాలతో ఉండాలని సీఎం చంద్రబాబు అధికార వర్గాలకు సూచించారు. వాయుగుండం వేగం, ప్రయాణ దిశకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. వర్షాలు తగ్గే వరకు బయటికి రావొద్దని చంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో, ప్రజలు రేపు కూడా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పట్టణాల్లో నీరు నిలిచిన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని, నీటి ప్రవాహాలకు ఉన్న అడ్డంకులను పొక్లెయిన్లతో తొలగించాలని ఆదేశించారు. ఓపెన్ డ్రెయిన్లు ఉండే చోట హెచ్చరికలు జారీ చేయాలని స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో వాగులపై వాహనాలను అనుమతించవద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వంతెనలపై రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. కాగా, విజయవాడ రోడ్ల నుంచి నీటిని బయటకు పంపే చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని తెలిపారు. తుపాను భవనాలు సిద్ధం చేసి ప్రజల పునరావాసానికి ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ వర్షాలున్న జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించాలని చంద్రబాబు ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న ఘటన జరిగినా సహించేది లేదని తేల్చి చెప్పారు. హుద్ హుద్ తుపాను సమయంలో అమలు చేసిన విధానాలను అనుసరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభాత సూర్యుడు

సంపాదకీయం

# అంతరిక్షంలో పైపైకి...

## (విశ్లేషణ)

అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయపరంపర వాణిజ్యపరంగా కాసుల వర్షం కురిపించటం కొత్తేం కాదు. అంతరిక్షంలో మనకన్నా చాలాముందే అనేక విజయాలు నమోదు చేసుకున్న దేశాలకు సైతం ఈ విషయంలో మన ఇస్రో సంస్థ దీటుగా నిలిచిన వైనం కూడా పాత కథే. మరోసారి దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష సలహా సంస్థ నోవాస్పేస్ నివేదిక ధ్రువపరిచింది. గత పదేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ కొచ్చిన ఆదాయం **6,300** కోట్ల డాలర్లని నివేదిక తెలిపింది. అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో **96,000** మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే ముమ్ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా **2020**లో **54** స్టార్టప్‌లుండగా ఇప్పుడవి **200**కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ **18** లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చుని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది.అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. **1975**లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు.పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో **1,300** కోట్ల డాలర్లు వ్యయం చేయగా **6,300** కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. **2014**లో ఈ ఆదాయం కేవలం **3,800** కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది.అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం **6**జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి.ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో **8** లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది.ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం **2** శాతం. దీన్ని **2034** నాటికి **10** శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి.అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్థ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది.

# సునీతా విలియమ్స్ రక్షణలో కల్పనను గుర్తు చేసుకుంటున్న? నాసా



భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ తన తోటి వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో చిక్కుకుపోయారు. రెండు నెలలుగా వారు అంతరిక్షంలోనే కాలం గడుపుతున్నారు. సునీతా విలియమ్స్, బుష్ విల్మోర్‌లు 2025 ఫిబ్రవరి నాటికి తిరిగివచ్చే అవకాశాలున్నాయని నాసా ప్రకటించింది. దీని ప్రకారం వారు ఎనిమిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండనున్నారు. ఇప్పుడు సునీతా విలియమ్స్ ఉదంతం మరో భారత సంతతికి చెందిన వ్యోమగామి కల్పనా చావ్లాను తలపిస్తోంది. నాటి విషాద ఘటన పునరావృతం కాకుండా ఉండేందుకు నాసా తన ప్రయత్నాలు సాగిస్తోంది. కల్పనా చావ్లా భారతీయ-అమెరికన్ వ్యోమగామి. వృత్తిరీత్యా ఇంజనీర్. ఆమె అంతరిక్షంలో ప్రయాణించిన మొదటి భారతీయ సంతతికి చెందిన మహిళగా చరిత్ర సృష్టించారు. ఆమె 1997లో ఎస్‌టీఎస్-87, 2003లో ఎస్‌టీఎస్-107 అనే రెండు స్పేస్ షటిల్ మిషన్లలో ప్రయాణించారు. అయితే 2023 ఫిబ్రవరి ఒకటిన రీ-ఎంట్రీ సమయంలో ఆమె ప్రయాణిస్తున్న స్పేస్ షటిల్ కొలంబియా కూలిపోవడంతో కల్పనా చావ్లా ప్రాణాలొదిలారు. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది మృతిచెందారు. కొలంబియా ప్రమాదానికి ముందు 1986 జనవరి 28న స్పేస్ షటిల్ ఛాలెంజర్ పేలడంతో 14 మంది వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పన ప్రాథమిక విద్యాభ్యాసం 1976లో హర్యానాలోని కర్నాల్‌లోని ఠాగూర్ బాల్ నికేతన్‌లో జరిగింది. కల్పన ఎనిమిదో తరగతిలో ఉండగా తాను ఇంజనీర్ కావాలనుకున్నారు. 1982లో పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో పట్టా తీసుకున్నారు. యుఎస్‌లో తదుపరి విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆమె 1994లో నాసాలో వ్యోమగామిగా చేరారు. 1995లో నాసాకు చెందిన వ్యోమగామి కార్ప్స్‌లో చేరారు. 1997లో అంతరిక్షయానానికి ఎంపికయ్యారు. సునీతా విలియమ్స్ అంతరిక్షంలో చిక్కుకుపోయిన నేపథ్యంలో 'నాసా' అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ మాట్లాడుతూ అంతరిక్ష ప్రయాణానికి అత్యంత సురక్షితమైన ఏర్పాట్లు చేసినప్పటికీ అది ప్రమాఅంతరిక్ష కేంద్రంలో ఉంచడం, సిబ్బంది లేకుండానే బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్‌ని దకరమేనని అన్నారు. టెస్ట్ ఫ్లైట్ అనేది సహజంగానే సురక్షితమైనది. బుచ్, సునీతలను అంతర్జాతీయ కిందకు తీసుకురావాలనే నిర్ణయం భద్రతా పరంగాన్ని సాంకేతిక సరైనదే అని అన్నారు. స్పేస్ ఎక్స్ వ్యోమగాములను తిరిగి తీసుకురాగలదు. అయితే కొకారణాల రీత్యా వారు వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు అక్కడే ఉండాల్సివస్తుంది. కల్పనా చావ్లా ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకున్న నాసా ఇప్పుడు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను అత్యంత సురక్షితంగా తీసుకురావాలనుకుంటోంది. ఇందుకు స్పేస్ ఎక్స్ సాయంతో తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది.

# అధికారులకు హైడ్రా ఇస్తున్న షాక్ మామూలుగా లేదుగా!




హైదరాబాద్లో హైడ్రా చెప్పినట్టే చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులలోనూ,బఫర్ జోన్లలోను నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తుంది. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి భవనాన్ని కూడా కూల్చివేసింది హైడ్రా. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో హైడ్రా కూల్చివేతలతో ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుడుతుంది.

హైడ్రా సిఫారసు మేరకు ఆరుగురు అధికారులపైన కేసులు

అయితే ఇదే సమయంలో కొందరు సామాన్యుల భవనాలు కూడా ఎఫ్టిఎల్ పరిధిలోను, బఫర్ జోన్లలోను ఉండడం కాస్త ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది ఇలా ఉంటే ఎఫ్టిఎల్ పరిధిలో కట్టడాలకు పర్మిషన్లు ఇచ్చిన ఆఫీసర్లపై యాక్షన్ తీసుకోవాలని హైడ్రా ఇటీవల సైబరాబాద్ కు సిఫార్సు చేసింది. హైడ్రా సిఫారసు మేరకు ఆరుగురు అధికారులపైన సైబరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు.

పోలీసులు కేసులు నమోదు

బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మేడ్చల్ మల్కాజ్గిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండిఏ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్, హెచ్ ఎం డి ఏ సిటీ ప్లానర్ రాజ్ కుమార్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ పైన పోలీసులు కేసులు నమోదు చేశారు.



వణుకు పుట్టిస్తున్న కూల్చివేతలపర్వం

ప్రస్తుతం అధికారులపై కేసులు నమోదు కావడంతో అధికారిక వర్గాలలో తీవ్ర చర్చ జరుగుతుంది. తాజా పరిణామంతో ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కొందరు అధికారుల గుండెల్లో వణుకు పుడుతుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తీసుకువచ్చిన హైడ్రా వ్యవస్థ కొనసాగిస్తున్న కూల్చివేతలపర్వం ఇటు రాజకీయ నాయకులకు సైతం దడ పుట్టిస్తుంది.

క్రిమినల్ చర్యలకు వెనుకాడకుండా హైడ్రా

ఎప్పుడు ఎవరి నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారో అనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ అని తెలిసిన కూడా కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ బాంబు పేల్చడంతో అధికారులు మల్లగులాలు పడుతున్నారు.

హైదరాబాద్ లోనే కాదు తెలంగాణా వ్యాప్తంగా డిమాండ్

ఇక హైదరాబాద్లో కొనసాగుతున్న ఈ చర్యలు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇదే వ్యవస్థను తీసుకొచ్చి ఆక్రమణలకు చెక్ పెడితే బాగుంటుంది అన్న ఆలోచనకు కారణంగా మారుతుంది. ఇప్పటికే అన్ని జిల్లాలలోనూ ఇలాంటి వ్యవస్థను తీసుకురావాలని ప్రధానంగా డిమాండ్ వినిపిస్తుంది. వరంగల్లో వాడ్రా, కరీంనగర్లో కాడ్రా, ఆదిలాబాద్ లో ఆడ్రా ఇలా అన్ని జిల్లాలలోనూ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆక్రమణలపైన ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని, అనుమతులు ఇచ్చిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాత్రికి రాత్రి నిదితురాలిని తప్పించారు.. ఎవరు చేశారు? సూత్రధారులు ఎవరు?



: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందా? హిడెన్ కెమెరాలను అమర్చిన నిందితురాలిని సేఫ్ జోన్ లో చేర్చరా? అదంతా ప్రభుత్వ ఆదేశాలతో జరిగిందా? హాస్టల్ నుంచి రాచ మర్యాదలతో కారులో ఆమెను తరలించారు? ఇదంతా ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే జరిగిందా? ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే ప్రచారం జరుగుతోంది. ఓ షాకింగ్ వీడియో ఒకటి బయటకు వచ్చింది. హాస్టల్లో విద్యార్థులంతా ఉండగానే పోలీసులు హడావిడిగా వచ్చి ఓ యువతిని కారుపై తీసుకెళ్లారు. యాజమాన్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వమే ఈ ఎత్తుగడ వేసింది అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని బాలికల హాస్టల్ వాష్ రూమ్ లో సీక్రెట్ కెమెరాలు బయటపడిన సంగతి తెలిసిందే. దీంతో 300 మంది విద్యార్థినులు అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. సెల్ ఫోన్ వెలుగులతో నిరసన తెలిపే ప్రయత్నం చేశారు. తెల్లవారుజాము మూడు గంటల వరకు ఈ నిరసనలను కొనసాగించారు. దీంతో ఇది ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. బాధితుడిగా అనుమానిస్తున్న ఓ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన లాప్టాప్ తో పాటు సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఆ విద్యార్థికి ఇద్దరు విద్యార్థినులు సహకరించారన్నది ఆరోపణ. కేవలం బాయ్ ఫ్రెండ్స్ కోసమే ఆ ఇద్దరు బాలికలు ఈ చర్యకు దిగారని తెలుస్తోంది. అయితే ఆ ఇద్దరిలో ఒకరిని హుటాహుటిన ఒక కారులో తీసుకెళ్లి పోవడం కొత్త అనుమానాలకు తావిస్తోంది. దీనిపై రకరకాల అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

రాజకీయ రంగు

ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంటోంది. రాజకీయ ప్రత్యర్థులు అప్పుడే ప్రచారం మొదలుపెట్టారు. ఈవీఎం ప్రభుత్వమే దీనిని నడిపిస్తోందని.. ఈవీఎం సీఎం ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నది ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం. అనుమానితురాలైన విద్యార్థినిని పోలీస్ అధికారులు ఓ కారులో తరలిస్తున్న ఫోటోను, వీడియోను జతచేస్తూ.. ఈవీఎం సీఎం ఆదేశాలతోనే ఇదంతా చేస్తున్నారని.. టెంపర్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ డైలాగ్ మీమ్స్ ను జత చేస్తూ ప్రచారం ప్రారంభించారు.

వెంటనే స్పందించిన సీఎం

ఈ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. సమగ్ర విచారణకు ఆదేశించారు. జిల్లాకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో మంత్రి లోకేష్ సైతం స్పందించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు.



సోషల్ మీడియాలో రచ్చనా యాజమాన్యం చర్యలు తీసుకోలేదు. దీంతోనే రకరకాల అనుమానా

అయితే వారం రోజుల కిందటే ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

అయిలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కాలేజీ యాజమాన్యానికి రాజకీయంగా పలుకుబడి ఉంది. మరోవైపు సీక్రెట్ కెమెరాలు అమర్చిన విద్యార్థినికి సైతం పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అందుకే ఆమెతో పాటు కాలేజీ యాజమాన్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నది ప్రధాన ఆరోపణ. ఇది రాజకీయ రంగు పులుముకోవడంతోనే వైసిపి ప్రచారం చేస్తోందని టిడిపి అనుమానిస్తోంది. సోషల్ మీడియా వేదికగా ఆ రెండు పార్టీల మధ్య రచ్చ నడుస్తోంది.

# సామాన్యులను చిదిమేస్తున్న మైక్రో ఫైనాన్స్ ఆగడాలు

## ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## హద్దే లేని ఆగడాలు...!



కల్లూరు-ప్రభాత సూర్యుడు : నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కొరకు వారిని బలోపేతం చేయుటకు సూక్ష్మ స్థూల పెట్టుబడుల ద్వారా ప్రభుత్వము ఆర్బిఐ నిబంధనల ద్వారా వ్యాపారం చేయుటకు మైక్రో ఫైనాన్స్ కంపెనీలకు అనుమతించింది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న సన్నకారు రైతులకు, సామాన్య నిరుపేదలకు చిన్న రుణాలు ద్వారా ఆర్థిక వెసులు బాటు కల్పిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తారు పట్టణ ప్రాంతాల్లో గ్రామాలలో పరిశుభ్రత పాటించటం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తారు స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఐదు నుండి తొమ్మిది మంది సభ్యుల వరకు గ్రూపుల వారిగా రుణాలు ఇస్తూ ప్రగతి బాటలో నడిపించే కార్యక్రమము ఇది కానీ దీనికి విరుద్ధంగా ఇదే అదునుగా భావించి నిబంధనలను తుంగలో తొక్కి చక్ర వడ్డీల ద్వారా వారి నడ్డి విరుస్తూ నిరుపేదల బతుకులను చిదిమేస్తున్న సంఘటనలు కనబడుతున్నాయి. రోజు రోజు కూ మైక్రో ఫైనాన్స్ అగడాలు శృతి మించుతున్నాయి. నెల వాయిదా చెల్లింపుల విషయంతో అర్ధరాత్రి బాధితుల ఇంటి ముందు వీరంగం చేస్తూ మహిళలను వేదిస్తూన్న మైక్రో ఫైనాన్స్ సిబ్బంది ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. కల్లూరు మండల కేంద్రంలో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది శాంతినగర్ కు చెందిన ఓ మహిళ తమ కుటుంబా అవసరాల నిమిత్తం సి ఎఫ్ ఎల్ అనే మైక్రో ఫైనాన్స్ కంపెనీ వద్ద రుణంగా తీసుకున్నారు. ప్రతినెల అనుకున్న తేదికి వాయిదాలు చెల్లిస్తున్నారు.అయితే ఈ నెల వాయిదా చెల్లించటం లేట్ అవ్వడంతో రాత్రి 10 గంటల సమయంలో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది అంతా గుమ్మి గూడి ఆ మహిళ ఇంటికి వచ్చి ముట్టడించారు. నడి రోడ్డు లో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది పంచాయితీ పెట్టారు.అర్ధరాత్రి సమయంలో వచ్చి వేదిస్తూన్నరని బాధితురాలు



ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితి నెలకొంది.ఒక్క నెల రుణం కట్టటం లేట్ అయిందని అర్ధరాత్రి ఇంటికి వచ్చి నడి రోడ్డులో వేదింపులకు గురి చేస్తున్నారు. చుట్టూ పక్కల వారు ఈ టైంలో ఎందుకు ఎమైనా ఉంటే ఉదయం మాట్లాడుకొండి అని చెబితే మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వారిపై కూడా రెచ్చిపోయి దూరుసుగా ప్రవర్తించారు. ఒక ఆధార్ కార్డుతో 50 వేల నుండి లక్ష రూపాయలు రుణమిస్తున్నామని ఇచ్చేటప్పుడు లేని మీరు అర్ధరాత్రి సమయంలో మీరు ఎందుకు వచ్చారు అంటూ ఆమె బదులు నువ్వు రుణం కట్టు అంటూ వేదిస్తూ చుట్టు పక్కల వారికి సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారు.... పేద మహిళలను టార్గేట్ చేసుకొని రుణాలు ఇస్తాం అని ఆశ చూపి తీర రుణం తీసుకున్న తరువాత రక రకాల వేదింపులకు గురి చేస్తున్నారు.ప్రతి నిత్యం ఎక్కడొక్కడ మైక్రో ఫైనాన్స్ వారి వేదింపులు తట్టుకోలేక ఆత్మహత్య లకు పాల్పడిన ఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. పేద వారిని టార్గేట్ చేసుకొని ధనర్జానే దేయ్యంగా మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్న మైక్రో ఫైనాన్స్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవు

### -ఆగడాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తాం ఎస్సై షేక్ షాకీర్.

కల్లూరు-ప్రభాత సూర్యుడు: మండలములో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది స్వయం సహాయక సంఘాలకు చిన్న సన్న నిరుపేద మహిళలకు రుణాలు ఇచ్చి వసూలు చేయడం విషయంలో ఇబ్బంది పెట్టిన ఆగడాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై షేక్ షాకీర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై షాకీర్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో మైక్రో ఫైనాన్స్ సూక్ష్మ రుణాలు స్వయం సహాయక సంఘాలు, మహిళలు 5 గురు సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసికొని రుణాలు తీసుకుంటున్నారు. రుణాలు తీసుకున్న సభ్యులలో ఎవరైనా ఒకరు కట్టకపోయినా రాత్రి సమయంలో ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెడుతున్నారన్న విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే అత్యవసర పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 కు ఫోన్ చేసిన వెంటనే సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. దీంతో మైక్రో ఫైనాన్స్ రుణాలు తీసుకున్న బాధిత మహిళలు ఎవరైతే ఉన్నారో వారు 100 కు ఫోన్ చేసి మా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నెల రోజులుగా మహిళల నుండి 100 కు ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.మైక్రో ఫైనాన్స్ ద్వారా రుణాలు తీసుకున్న గ్రూప్ సభ్యుల ఇళ్లకు రాత్రి సమయంలో ఎట్టి పరిస్థితులలో వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఆర్.బి.ఐ నిబంధనలు అనుసరించకుండా రాత్రి సమయాలలో వెళ్లి ఇబ్బందులకు గురి చేసినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వారి యొక్క నిబంధనలు ప్రకారం 6గంటల లోపే వసూలు చేయాలని కోరారు. గ్రామాలలో సాయంత్రం 6 గంటల తర్వాత వారి ఇళ్లకు వెళ్లి ఇబ్బంది పెట్టిన, కించపరిచే విధంగా మాట్లాడిన, దురుసుగా ప్రవర్తించిన అట్టి విషయం మా దృష్టికి తీసుకు వస్తే



వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మైక్రో ఫైనాన్స్ సిబ్బంది మితిమీరిన, ఆగడాలు, పోకడలు చేస్తే రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పాల్పడితే అట్టి విషయాన్ని, సిబ్బంది పూర్తి సమాచారంను మా దృష్టి తీసుకు వచ్చినట్లయితే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికైనా ఫైనాన్స్ సంస్థలు సిబ్బంది 6 గంటల దాటిన తర్వాత వారి ఇళ్లకు వెళ్లొద్దని తెలియజేశారు.

# మందులపై కానరాని బ్రెయిలీ లిపి

### - దృష్టి లోప బాధితుల ఇబ్బందులు చికిత్సలో సమస్యలు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి




న్యూఢిల్లీ :2011లో సేకరించిన జనగణన ప్రకారం దేశంలో 2.28 కోట్ల మంది వివిధ వైకల్యాలతో బాధపడుతున్నారు. వీరిలో 77 లక్షల మందికి దృష్టి లోపం ఉంది. వీరికి అవసరమైన మందుల ఉత్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యం తగ్గిపోతోంది. ముఖ్యంగా మందులపై బ్రెయిలీ లిపితో కూడిన అక్షరాలు లేకపోవడంతో దృష్టి లోపం కలిగిన వారు వైద్య సాయం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అంధులు, దృష్టి లోపం కలిగిన వారు బ్రెయిలీ లిపి సాయంతో చదవగలుగుతారు. మందుల ప్యాకేజీలపై ఆ లిపిని ముద్రించకపోవడంతో సరైన వైద్య చికిత్స పొందడం వారికి సవాలుగా మారింది. దేశంలోని ఔషధ ఉత్పత్తి సంస్థలు ఇప్పటికీ మందులపై బ్రెయిలీ లిపిని ముద్రించడం లేదు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ బిఆర్. అలమేలు కనీసం 40 శాతం దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్నారు. మందులు కొనుగోలు చేయడం, వాటిని వాడడం తనకు చాలా సమస్యగా ఉన్నదని ఆమె వాపోయారు. మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆమె దుకాణం యజమాని చెప్పిన సమాచారం పైనే ఆధారపడాల్సి వస్తోంది. మందుల ప్యాకేజీపై బ్రెయిలీ లిపి లేకపోవడమే దీనికి కారణం.

ప్రత్యామ్నాయం లేదు

ప్రభుత్వ ఉద్యోగి అయిన ధీరూ రాజోసర 2008లో పూర్తిగా కంటి చూపు కోల్పోయారు. ఇతర విషయాలలో చురుకుగానే ఉంటున్నప్పటికీ తన మందుల కోసం ఆయన ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అమెరికా, యూరప్లో మందులపై బ్రెయిలీ లిపి ఉంటుందని, ఇక్కడ అది లేదని ఆయన వాపోయారు. బ్రెయిలీ ప్యాకేజింగ్పై ఔషధ కంపెనీలు పెద్దగా దృష్టి సారించడం లేదని ఫిర్యాదు చేశారు. అత్యవసర సందర్భాలలో సాయం చేసేందుకు పక్కన ఎవరూ ఉండరు. అలాంటప్పుడు సమస్యలు మరీ ఎక్కువగా ఉంటాయి.కోవిడ్ సమయంలో విధించిన లాక్డౌన్ కారణంగా చాలా ఇబ్బందులు పడ్డామని అలమేలు గుర్తు చేసుకున్నారు. మందులపై బ్రెయిలీ ప్యాకేజింగ్ అవసరమని అంటూ దృష్టి దోషంతో బాధపడే వారిలో అనేక మంది ఒంటరిగానే ఉంటారని, సమయానికి మందులు ఇస్తూ సాయం చేసే వారు ఎవరూ ఉండరని ఆవేదనతో చెప్పారు. ఎవరికైనా ఫోన్ చేద్దామని అనుకున్నా అది కూడా కష్టంగానే ఉంటుందని అన్నారు. బ్రెయిలీ లిపికి ప్రత్యామ్నాయమే లేదని ఆమె స్పష్టం చేశారు.

ఎగుమతులకే పరిమితం

కొన్ని కంపెనీలు విదేశాలకు మందులు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రిస్తున్నాయి. ఉదాహరణకు యామిర్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ మందులను ప్యాక్ చేస్తుంది. యూరప్లో మందులపై తప్పనిసరిగా బ్రెయిలీ లిపిని ముద్రించాలి కాబట్టి అక్కడికి పంపే మందులపై ఆ లిపిని ముద్రిస్తుంది. కానీ మన దేశంలో అలాంటి నిబంధనలేవీ లేవు. ముందుగా బ్రెయిలీ ముద్రణాలయాలను నెలకొల్పి, ఆ తర్వాత వాటిని ఔషధ కంపెనీలకు సరఫరా చేయా లని కేంద్రం భావించింది. అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. 1940వ సంవత్సరపు డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం దిగుమతులు, తయారీ, పంపిణీ, విక్రయానికి సంబంధించి నిబంధనలు నిర్దేశించింది. కానీ బ్రెయిలీ లిపి ముద్రణను తప్పనిసరి చేయలేదు.

టెక్నాలజీ సాయంతో%ూ

%జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్న జుహైబ్ ఖాన్ పూర్తి అంధుడు. మందుల ప్యాకేజీలపై బ్రెయిలీ లిపి లేకపోవడంతో టెక్నాలజీని ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన తెలిపారు. టెక్ ఫ్రీడమ్, టెక్ బ్యాక్ వంటి యాప్సు ఉపయోగిస్తూ మందుల పేర్లతో పాటు వాటి తయారీలో వాడిన రసాయనాలను గురించి కూడా తెలుసుకుం టున్నారు. అయితే బ్రెయిలీ ప్యాకేజింగ్కు కృత్రిమ మేథ ప్రత్యామ్నాయం కాబోదని, మందును స్కానింగ్ చేసి ఆడియో నోట్సు వినడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆయన చెప్పారు. పైగా టెక్నాలజీని ఉపయోగించడం అందరికీ తెలియదని, యాప్ల వాడకంలో ఇబ్బంది పడతాయని తెలిపారు. సిరప్ బాటిల్స్ అన్నీ ఒకేలా ఉంటాయని, అలాంటప్పుడు షాపులోని సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని ఓ హాస్టల్లో ఉంటున్న యువకుడు చెప్పాడు.

న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చినా%ూ

%మందులపై బ్రెయిలీ లిపి ముద్రణకు సంబంధించి సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చినప్పటికీ త%ం డీల% దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కూడా ప్రభుత్వం తరఫున న్యాయస్థానానికి తన స్పందనను తెలియజేయలేదు. సీసాలు సహా మందుల ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రించేలా సంబంధిత మంత్రిత్వ శాఖలు చర్యలు చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు న్యాయవాది పీయుష్ కుమార్ కోరారు. ఔషధ తయారీ కంపెనీల్లో తరచుగా తనిఖీలు చేయాలని, నిబంధనలు పాటించని సంస్థలపై జరిమానాలు విధించాలని సూచించారు.

# న్యాయపరమైన చిక్కుల్లో రామ్దేవ్ బాబా




హైదరాబాద్: రామ్దేవ్ బాబా నేతృత్వంలోని ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి మరోసారి న్యాయపరమైన చిక్కుల్లో పడింది. శాకాహారంగా విక్రయించబడుతున్న ఆ కంపెనీకి చెందిన దంత సంరక్షణ ఉత్పత్తి అయిన 'దివ్య మంజన్'లో మాంసాహార పదార్థాలు ఉన్నాయని ఆరోపిస్తూ న్యాయవాది యతిన్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అధికారిక వెబ్?సైట్?లో గ్రీన్? డాట్తో సంస్థ తన ఉత్పత్తిని విక్రయిస్తోందని, ఇది శాకాహారి అని సూచిస్తుందని తెలిపారు. అయితే, లోపల ఉన్న ఇన్గ్రీడియెంట్స్తో చూస్తే ఇది విరుద్ధంగా ఉందంటూ పేర్కొన్నారు. ఆ ప్రొడక్ట్లో సముద్రఫెన్ అనే చేపలకు సంబంధించిన మూలాలను వాడినట్టు ఇటీవలే జరిపిన పరిశోధనల్లో వెల్లడైందని తన పిటిషన్లో వివరించారు. అలాంనించారుటప్పుడు 'దివ్య మంజన్'ను శాకాహార ఉత్పత్తిగా ఎలా బ్రాండింగ్ చేస్తారని సదరు పిటిషనర్ ప్రశ్.మతవిశ్వాసాల వల్ల తాను, తన కుటుంబ సభ్యులు శాకాహారం మాత్రమే తింటామని.. 'దివ్య మంజన్'లో చేప మూలాలు ఉన్నాయని తెలిసి చాలా కలత చెందామని పిటిషన్లో ప్రస్తావించారు. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 28కి వాయిదా వేసింది.

# వాష్రూములో రహస్య కెమెరాలు

### – ఏపీలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల- బాలికల వసతి గృహంలో కలకలం



అమరావతి : కృష్ణా జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు అర్ధరాత్రి సమయంలో ఆందోళనకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మహిళా కమిషన్ సుమోటోగా కేసు తీసుకుంది. విద్యార్థి సంఘాలు ఉద్యమించాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ ఘటనను తీసుకెళతామని విద్యార్థులు తెలిపారు. పోలీసులు మాత్రం రహస్య కెమెరాలు ఏవీ దొరకలేదని చెప్తున్నారు. గుడివాడ మండలం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు. ఓ విద్యార్థిని సాయంతో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి విజరు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై వారం రోజుల క్రితమే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సాక్ష్యాలు కావాలంటూ చర్యలు తీసుకోకపోవడంతో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము మూడు గంటల వరకూ సెల్ఫోన్ టార్చ్ లైట్లు వేస్తూ వసతి గృహం వద్దే నిరసనకు దిగారు. వర్షంలోనూ ఆందోళన కొనసాగిం చారు. 'ఉరు వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనకు కారణమైన విజరుపై విద్యార్థులు దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు మాట్లాడు తూ, 'వాష్రూమ్లో కెమెరాలు అమర్చి వీడియోలు తీశారు. ఆ వీడియోలను అమ్ముకుంటున్నారు' అని వాపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విజరును విచారించి కేసు నమోదు చేసి అతడి ల్యాప్టాప్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపు చేశారు. బాలికల వసతి గృహంలో హిడెన్ కెమెరా గుర్తించార ంటూ 'ఎక్స్' వేదికగా కొందరు విద్యార్థులు పోస్టులు పెట్టారు. విద్యార్థినులకు సంబంధించి దాదాపు 300 వీడియోలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సెప్టెంబర్ మూడో తేదీ వరకూ కళాశాలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది.

విద్యార్థి సంఘాల ఆందోళన

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వసతి గృహంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, విద్యార్థి సంఘాల నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

# పరిమితికి మించి రాష్ట్రాలు రుణాలు తీసుకోవచ్చా..లేదా ?

### – ఐదుగురు సభ్యులతో రాజ్యాంగ

### – ధర్మాసనం ఏర్పాటుకు సుప్రీంలో కేరళ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితికి మించి రుణాలను తీసుకోవడానికి రాష్ట్రానికి హక్కు



వుందా లేదా అని పరిశీలించేందుకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ కేరళ ప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఎదుట కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ ప్రస్తావన చేశారు. కేరళ ప్రభుత్వం తొలుత దాఖలు చేసిన దావా ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్లో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కె.వి.విశ్వనాథ్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు గురించి ప్రస్తావించింది. దాన్ని పరిశీలించేందుకు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అంగీకరించారు. అయితే ఈ ప్రస్తావనతో కొన్ని ప్రాథమిక ప్రశ్నలు తలెత్తాయి. ఆర్థిక వికేంద్రీకరణ అనేది భారత సమాఖ్యవాదంలో ఒక అంశమా, రాష్ట్రాలపై నికర రుణ పరిమితులను విధిస్తూ కేంద్రం నియంత్రణలు తీసుకువచ్చినట్లైతే అది సమాఖ్యవాదం సూత్రాలను ఉల్లంఘిస్తుందా అనే ప్రశ్నలను ఈ ప్రస్తావన లేవనెత్తింది. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ ఆర్థిక ఆంక్షలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ పట్ల భిన్న వైఖరిని ప్రదర్శిస్తున్నాయా లేదా అనేది కూడా పరిశీలించాల్సిందిగా కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. కేంద్రం విధించిన రుణ ఆంక్షలు, ఆర్బిఐ నిర్వహించే పాత్ర, విధులతో ఘర్షణపడుతున్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగ బెంచ్ను కోరింది. తమ రుణ పరిమితులను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నియంత్రిస్తోందంటూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన కేసుపై ఈ వాదనలు సాగుతున్నాయి. ఈ ఆంక్షల వల్ల రాష్ట్రం ఆర్థిక అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ సర్కార్ చెబుతోంది. వేతనాలు చెల్లించలేకపోతున్నామని, పెన్షన్లు ఇవ్వలేకపోతున్నామని, ఇతర ముఖ్య అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నామని తెలిపింది.

### జెన్. కో. సీఈ. పప్పుల రత్నాకర్ దంపతుల ను

# ఓదార్చిన సత్తుపల్లి ఎమ్మెల్యే



కల్లూరు -ప్రభాత సూర్యుడు: కల్లూరు మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ లో గల అంబెడ్కర్ నగర్ కి చెందిన జెన్కో సిఈ పప్పుల రత్నాకర్దంపతు ల కుమారుడు ధీరాజ్ అనారోగ్యం తో మరణించిన విష్యం తెలుసుకొని పేరువంచ గ్రామ అంబెడ్కర్ నగర్ చేరుకొని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ ధీరాజ్ పార్థివాదేహనికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఎమ్మెల్యే తో పాటుగా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండల మాజీ యం.పి.పి బీరవల్ల రఘు, మరియు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు,పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి,పరిమి భరత్, కీసర మధుసూదన్ రెడ్డి,జోనబోయినా గోపాల్ రావు, కొండపల్లి మురళి, కోనూరి పుల్లయ్య,ఉబ్బన అశోక్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215